



## సోషల్‌మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు పెడితే చర్యలు

### సిపి అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలు, యువకులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల కార్యకర్తలు సోషల్ మీడియాలో ఫొటోలు మార్ఫింగ్ చేస్తూ ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా సోషల్ మీడియా వాట్సాప్, ఫేస్‌బుక్,ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ పోస్టులు పెట్టొదని, అలా పెట్టిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ డా॥అనురాధ హెచ్చరించారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ సోషల్ మీడియాలో అభ్యంతరకమైన పోస్టులు తప్పుడు వార్తలు పెట్టే వారిపై ఐటి యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు ప్రజలు నమ్మవొద్దన్నారు. సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకొని తప్పుడు,విద్వేషకర పోస్టులు చేసిన షేర్ చేసినా వారి సమాచారాన్ని సిద్దిపేట పోలీసు కమిషనరేట్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబరు 8712667100కు తెలియజేయాలన్నారు. యువత బంగారు భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని నడుచుకోవాలని సోషల్ మీడియాలో అనవసరమైన పోస్టులు పెట్టి ఇబ్బంది పడి భవిష్యత్ నాశనం చేసుకొవొద్దన్నారు.

## 108లో మహిళ ప్రసవం.. తల్లిబిడ్డా క్షేమం



**సిర్గాపూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉజలంపాడ్ తండాకు చెందిన గర్భిణి 108 వాహనంలో ప్రసవించింది. ఉజలంపాడ్ తండాకు చెందిన జాదవ్ మహాదేవికి పురిటి నొప్పులు రావడంతో కంగ్టి 108 అంబులెన్స్ వాహనానికి సమాచారం అందించగా ఆదివారం తెల్లవారుజాము 108 వాహనం జాదవ్ మహాదేవి నివాసానికి చేరుకుని గర్భిణిని అసుపత్రికి తరలిస్తున్న క్రమంలో చాప్టా శివారులో జాదవ్ మహాదేవి ఆడపల్లకు జన్మనిచ్చిందని, తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని ఇఎంటి సంగ్‌శెట్టి తెలిపారు. బాలింత జాదవ్ మహాదేవిని, జన్మించిన ఆడ బిడ్డలను నారాయణఖేడ్‌లోని ఆసుపత్రికి తరలించారు.



ఆహ్వాన పత్రికను మంత్రి దామోదర్‌కు అందచేస్తున్న దృశ్యం

## జాతర ఉత్సవాలకు మంత్రి దామోదర్‌కు ఆహ్వానం

**రాయికోడ్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో భద్రకాళి మాత సమేత శ్రీవీరభద్రేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 17వ తేదీ నుంచి 22వ తేదీ వరకు కొనసాగనున్న జాతర ఉత్సవాలక హాజరు కావాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్‌కు ఆదివారం ఆహ్వాన పత్రికను అందచేశారు. ఆహ్వాన పత్రికను అందచేసిన వారిలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మాజీ సర్పంచ్ కేదార్‌నాథ్, పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ వినయ్, భీమన్న, వెంకటేశం, శివకుమార్, వీరస్వామి, బస్వరాజ్, అమర్ తదితరు ఉన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

**కొమురవెల్లి, ఏప్రిల్ 13,ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామిని ఆదివారం శ్రీయాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కార్యనిర్వహణాధికారి(స్పెషల్ డిప్యూటి కల్టెకర్) భాస్కరరావు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి ప్రసాదం, శేష వస్త్రాలను అందించారు. అలాగే ఈవో అన్నపూర్ణ స్వామివారి చిత్రపటాన్ని అందించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో బుద్ది శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, ఎలక్ట్రికల్ ఎఈ భాస్కర్‌రావు, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## మల్లారెడ్డిపేటలో మద్య నిషేధంపై తీర్మానం

### -తీర్మానం ప్రతిని కార్యదర్శికి అందచేత



మద్యనిషేధంపై తీర్మానం చేస్తున్న మల్లరెడ్డిపేట ప్రజలు

**మునిపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్లారెడ్డిపేటలో మద్య నిషేధంపై గ్రామస్థులు ఆదివారం సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మద్యం సేవించమని గ్రామస్థులు ప్రతిజ్ఞ చేశారు. మద్యపానం సేవనంతో ప్రజలు అనారోగ్యాలకు గురికావడంతో పాటు కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని గ్రామస్థులు ఆవేదన చెందుతూ గ్రామంలో మద్యపాన నిషేదానికి ముందుకు వచ్చి తీర్మానంచేసి ప్రతిని పంచాయతీ కార్యదర్శి అర్చనకు అందచేశారు. గ్రామంలోని బెల్ట్ షాపు నిర్వాహకులకు మద్యం అమ్మవద్దని నోటీసులు జారీ చేశారు. కార్యక్రమంలో రైతు నాయకులు జైపాల్, రవీందర్, కృష్ణయ్య, తుల్జయ్య, రాజు, మొగులయ్య, సురేష్, మాధవరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, పృథ్వీరాజ్, విజేందర్‌రెడ్డి, వీరన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నరేంద్రాచార్య మహారాజ్ పాదుక దర్శనం

**సిర్గాపూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ఈ నెల 14న మండల పరిధిలోని వాసర్ గ్రామంలో జగద్గురు రామానంద చారి దక్షిణ పీఠం నానీజ్ ధామ్ పిఠాధిపతి నరేంద్రాచార్య మహారాజ్ పాదుక దర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు ఏర్పాటు చేసే పాదుక దర్శనం కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహారాజ్ ఆశీర్వచనాలు అందుకోవాలన్నారు. పెద్ద సంఖ్యలో చేరుకునే భకక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా తగు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

## ముచ్చర్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ఆసక్తిచూపని లబ్దిదారులు

**హత్నూర ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మోడల్ గ్రామముగా ఎంపికైన హత్నూర మండలం ముచ్చర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ నత్త నడకగా సాగుతోంది. ఇండ్లు మంజూరై, మూడు నెలలు అవుతున్న ఇండ్లు నిర్మించుకునేందుకు అందరూ లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. మండల స్థాయి అధికారుల బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించినా, అనుకున్న లక్ష్యం సాధించడం లేదు. హత్నూర మండలం ముచ్చర్ల గ్రామాన్ని ఇందిరమ్మ నిండ్ల నిర్మాణానికి మోడల్ గ్రామంగా గత నెల జనవరి 26న ఎంపిక చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. గ్రామానికి 95 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారు. మంజూరై మూడు నెలలు అవుతున్న 10 శాతం ఇండ్లు నిర్మాణం కూడా జరగలేదు. మంజూరైన వారిలో 56 మంది తమ ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేనందున ఇండ్లు నిర్మించుకోలేమంటూ అధికారులకు రాతపూర్వకంగా లేఖలు ఇచ్చారు. దీనితో గ్రామానికి మంజూరైన ఇండ్ల సంఖ్యా 39 కి చేరింది. పదిమందికి ముగ్గులు, పోయగా ఐదు బేస్మెంట్లు నిర్మాణం జరిగింది. . ఆసక్తి ఉండి ఆర్థిక స్తోమత లేని కొందరికి గ్రామ సమాఖ్య నుండి లక్ష రూపాయల చొప్పున ఇప్పించేందుకు అధికారులు ఒప్పించారు. లక్ష సాధనకు అధికారులు ఇంత కృషి చేస్తున్నప్పటికీ లబ్ధిదారులు ముందుకు రాకపోవడం మరో విశేషం.



గ్రామస్తులకు అవగాహన కలిపి స్తున్న మండల అధికారులు

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

### -పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను, పీఆర్సీని వెంటనే ప్రకటించాలి.. టీఎస్‌యూటీఎఫ్

**నారాయణఖేడ్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** టీఎస్‌యూటీఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వం టీఎస్‌యూటీఎఫ్ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలం వద్ద (నారాయణఖేడ్ బస్ డిపో వెనకాల) టీఎస్‌యూటీఎఫ్ ఉద్యమ పతావిష్కరణను టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా సీనియర్ కార్యదర్శి బి. ఏసప్ప గావించడం జరిగింది. టీఎస్‌యూటీఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నారాయణఖేడ్‌లో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, కాశీనాథ్ జాదవ్‌లు మాట్లాడుతూ 1974లో అన్ని ప్రాంతాల్లో, అన్ని మేనేజ్‌మెంట్‌లో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే ఉపాధ్యాయ సంఘం ఉండాలని సంకల్పంతో ప్రారంభించిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుట కొరకు విద్యారంగ సమస్యలను, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చేయుట కొరకు కృషి చేసిందని, ఉపాధ్యాయులకు రీ గ్రూపింగ్ స్కేలు, అప్రెంటిస్ విధానం రద్దు, 2009లో ఉపాధ్యాయులకు 32 వేల పదోన్నతులు



మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

సాధించడం, అన్ట్రైన్డ్ ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం సాధించడం, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌గా (టీఎస్‌యూటీఎఫ్) మొదటి పిఆర్సి 30 శాతం సాధించడం, 2024లో పదోన్నతులు సాధించుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను, పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, సిపిఎస్, యుపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిలు బి. ఏసప్ప. సమియొద్దీన్, నరేష్, నరసయ్య, హరిసింగ్, నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏసుదాస్, శ్రీ రామ్ నాయక్, జ్యోతి లింగం, రాములు, అంజయ్య, నర్సింలు, హనుమాన్లు, శ్యామ్‌రావు, మారుతి రావు, సర్దార్, సిద్దుస్వామి, నెహ్రూ, సంతోష్, నందు, శివ నాయక్, యాదయ్య, సంగయ్య, కాంతయ్య, లింగమయ్య, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువలా సీతారాముల ఆలయ ధ్వజస్తంభం ఊరేగింపు

**పెద్ద శంకరంపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయ పునర్నిర్మాణంలో పునఃవిగ్రహ ప్రతిష్ట ఉత్సవాలలో భాగంగా పెద్ద శంకరంపేటలో ఆదివారం సాయంత్రం తిరుమలాపూర్ ఆంజనేయస్వామి దేవాలయం నుండి సీతారాముల దేవాలయం వరకు ధ్వజస్తంభం ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ధ్వజస్తంభం శోభాయాత్రలో భాగంగా చేపట్టిన పలు సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కేరళ బృందం చేపట్టిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. హైదరాబాద్ డాక్టర్ ఐశ్వర్య రెడ్డి ఆధ్వర్యంలో సాయి తుంబుర వారి కూచిపూడి నృత్యాలు, భారీ హనుమాన్ విగ్రహం ఆకర్షణగా నిలిచాయి. పట్టణానికి చెందిన మహిళల ప్రత్యేక కోలాటాలు, పురుషుల కోలాటాలు మధ్య శోభాయాత్ర పట్టణ పురవీధుల గుండా కన్నుల పండుగలా జరిగింది. మహిళలు, ఆడపడుచులు ప్రత్యేక మంగళహారతులతో ధ్వజస్తంభం ముందు నడవగా పురవీధుల గుండా శోభాయాత్రలో ధ్వజ స్తంభంపై ఇరువైపుల నుండి మహిళలు, ప్రజలు



సీతారాముల ఆలయ ధ్వజస్తంభం ఊరేగింపులో మహిళలు

పూల వర్షం కురిపించారు. అన్ని రకాల కళా ప్రదర్శనలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి బేతాళ స్వామి జాతర ఉత్సవాలు

**అల్లాదుర్గం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ఈ నెల14వ తారీఖు నుంచి మండల కేంద్రమైన అల్లాదుర్గంలో కొలువున్న శ్రీ బేతాళ స్వామి జాతర ఉత్సవాల నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటి బాధ్యులు పేర్కొన్నారు. ఈ నెల 14న పోలేరమ్మకు బోనాలు, 15న పోచమ్మ దేవతకు బోనాలు, 16న దుర్గమ్మ తల్లికి బోనాలు17న శ్రీ బేతాళ స్వామికి బోనాలు, 18న బేతాళ స్వామికి ఎడ్ల బండ్ల ప్రదక్షిణ, ప్రాదాన ఘటం, 19న భాగవతాలు, 20న భజనలు, 21న వినోద కార్యక్రమాలు, 22న పాచి బండ్ల ప్రదక్షణతో జాతర వేడుకలను ముగిస్తామన్నారు. జాతరకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుంగా తగు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. జాతర ఉత్సవాలను పురష్కరించుకుని పోలీసు బందోబస్తును పటిష్టంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు సిఐ రేణుక, ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డిలు తెలిపారు.

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కంగ్టి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంగ్టిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకుని వివిధ రంగాల్లో, వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఆదివారం కంట్టిలోని జడ్పీహెచ్ఎస్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. స్నేహితులందరూ ఒక చోట కలుసుకుని నాటి జ్ఞాపకాలను నెమరేసుకుని ఆనందంగా రోజును గడిపారు. నాడు విద్యాబుద్దులు చెప్పిన ఉపాధ్యాయులకు కార్యక్రమానికి ఆహ్వానించి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందుకున్నారు.

### ఆరేళ్లుగా ఆరు ఎకరాలు సాగు చేసుకోలేకపోతున్నాం

**చేర్యాల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** చేర్యాల పట్టణంలో పెద్ద చెరువు కట్ట కింద ఉన్న రజకులకు వ్యవసాయ భూమిలోకి మురిగు నీరు చేరడంతో ఆరేళ్లుగా ఆరు ఎకరాలు సాగు చేసుకోలేకపోతున్నామని రైతులు ఆరోపించారు. ఆదివారం రైతులు బస్వరాజు యాదగిరి,శనిగారం యాదగిరి, రాచకొండ సురేష్, పాపిగారి చంద్రయ్య మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని కొంత మురుగు నీరంతా తమ వ్యవసాయ భూముల్లోకి చేరడంతో సాగు చేసుకోలేకోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలు మార్లు జిల్లా అధికారులకు వినతుల ద్వారా తెలియజేశామన్నారు. అలాగే మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకుపోయిన తాము ఏమి చేయలేమని చేతులెత్తేస్తున్నారని తెలిపారు. ఎన్నో ఎళ్ళుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించే పట్టణ మురుగు నీరు ఒక శాపంగా మారిందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం పట్టించుకుని తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.



వ్యవసాయ భూము మురుగునీరులో నిలబడి విషయం తెలుపుతున్న రైతు

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### పార్టీ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):** పేదల కడుపు నింపడం కోసమే ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ఈ పథకంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు సంగుపల్లిలో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ ఆధ్వర్యంలో మరమ్మతు చేసిన మినీ వాటర్ ట్యాంక్‌ను మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్. రాజశేఖర్‌రెడ్డి పాలనలో సుజల స్రవంతి పథకం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే పథకాన్ని గుర్తుచేశారు. గత పదేండ్లు బిఆర్ఎస్ అధికారంలో ఉండి నియోజకవర్గ ప్రజల సమస్యలు పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక బిఆర్ఎస్, బిజెపిలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. సంగుపల్లిలో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి



సంగుపల్లిలో మినీ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న నర్సారెడ్డి

నక్క రాములుగౌడ్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, పార్టీ సీనియర్ నాయకులు నక్క రేగొండ, రాజు, సుఖేందర్‌రెడ్డి, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు అజ్గర్, గుంటుకు శ్రీనివాస్, బెజుగామ శివారెడ్డి, నంగునూరి సత్యనారాయణ, జగ్గయ్యగారి శేఖర్, మహంకాళి చంద్రయ్య, జిల్లా మల్లేశం, అంతోన్‌రెడ్డి, అరుణ్‌కుమార్, బడే సత్యనారాయణ, జోగిని లక్ష్మణ్, నర్సింలు, బడే రవి, ముత్యాలు, శ్రావణ్‌కుమార్, పోచమల్ల ముత్యాలు, లింగం, కనకయ్య, బక్కోళ్ల యాదగిరి, తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.





సంగారెడ్డి నిరసన ర్యాలీలో పాల్గొన్న ముస్లింలు

### వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ

# భారీ నిరసన ర్యాలీ

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ,, కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆదివారం కూల్ జమాత్ తహఫుజ్ ఏ షరియా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో భారీ నిరసనర్యాలీ నిర్వహించారు. ముస్లింలకు వ్యతిరేకంగా రాజ్యాంగ విరుద్ధమైన బిల్లుకు ప్రభుత్వం ఆమోదం తెలిపినదని నిరసనలో పాల్గొన్నవారు ఆరోపించారు. కేంద్ర నిర్ణయానికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు, ప్లే కార్డ్ లతో భారీ ర్యాలీ నీ నిర్వహించారు. సంగారెడ్డి పట్టణం లోని,నాల్ సాబ్ గడ్డ మధీన చౌరస్తా నుండి పాత బస్టాండ్ మీదుగా ఐబి వరకు భారీ నిరసన ర్యాలీ శాంతియుతంగా నిర్వహించారు. దారి పొడవునా మతసామరస్యాన్ని కాపాడాలని, అన్ని మతాలను సమానంగా చూడాలని, నల్ల చట్టాలను రద్దు చేయాలని, వక్ఫ్ బిల్లు వెనక్కు తీసుకోవాలని నినాదాలు చేశారు.

**ముస్లింలను అణగదొక్కేందుకే వక్ఫ్ బిల్లు...**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ముస్లింలను అణగదొక్కేందుకు అనేక రకాల చట్టాలను అమల్లోకి తెచ్చి ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ లకు ఆస్తులను కట్టబెట్టడమే కేంద్రం లక్ష్యంగా చర్యలు చేపట్టిందని ఆరోపించారు. పార్ల మెంటులో అమలు చేసిన బిల్లును బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బిల్లును రద్దు చేయకుంటే ఐకమత్యంతో సంకటితమై నిరసనలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన ర్యాలీలో మోలానా మొహమ్మద్ తాహర్ అలీ షా నూరి, ముఫ్తీ అస్లాం సుల్తాన్ కాస్మి, మోలానా అతర్ మోహియుద్దీన్ షాహిద్, మోలానా ఆరిఫ్ అహ్మద్ అజీజీ, హఫీజ్ షేక్ షఫీ, ఫాజిల్ ఇర్ఫాని, హబీబ్ రసూల్ షకీల్, మేరాజ్ ఖాన్ హష్మీ తోపాటు పెద్ద సంఖ్యలో వివిధ సంఘాల మైనార్టీ నాయకులు, మత పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అచ్చంపేట గ్రామంలో స్వచ్ఛభారత్

**నర్సాపూర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం అచ్చంపేటలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి నేడు సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఆదివారం నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరచి చుట్టుపక్కల చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి యువతీ యువకులు నడవాలని ఆయన సూచించారు. ఈ మేరకు అంబేద్కర్ విగ్రహం చుట్టు పక్కల పరిశుభ్రంగా ఉంచుకవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ నీరుడు బిక్షపతి. నీలి నాగేష్ నారాయణ రెడ్డి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అంజనెయులు విక్రమ్ లద్దు రోటం సాయిలు నరసింగరావు నర్సింలు ప్రభాకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### హత్నూరలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**హత్నూర ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం (2009-2011) ఆదివారం నిర్వహించారు. మొదటి బ్యాచ్ ప్రిన్సిపాల్ రసూల్ ప్రస్తుత ప్రిన్సిపాల్ అశోక్ లెక్చరర్స్ గోవర్ధన్ రవి రాజు శ్రీహరి నాగరాజు జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. విద్యార్థులు కలిసి అధ్యాపకులకు శాలువాలు, పూల మాలలు వేసి సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు అనిల్ శ్రీనివాస్ క్రిష్ణ, బిక్షపతి, చంద్రశేఖర్, శ్రీశైలం, శ్రీనివాస్, రాం దాస్ నరేందర్ అనూష మీనారెడ్డి మోనిక రెడ్డి సంతోష భాగ్యలక్ష్మి మీనా కుమారి సంతోష్ లక్ష్మి శ్వేత సంతోష స్వప్న జ్యోతి లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యూత్ కాంగ్రెస్ నేత మృతి

**జహీరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో యువజన కాంగ్రెస్ నాయకులు తేజస్వరావు (31) మృతి చెందిన సంఘటన శనివారం రాత్రికి జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... తేజస్వరావు రోజు వారిగా తన స్నేహితులతో కలిసి ఎంఆర్‌హెచ్ఎస్ మైదానంలో వాకింగ్ చేసి అల్లానా సమీపంలోని లెజెండ్ వ్యాలీలోని తన ఇంటికి బైక్‌పై వెళుతుండగా బైపాస్ వి మారుతి షోరూం వద్ద రోడ్డు దాటుతుండగా హైద్రాబాద్ నుంచి మహారాష్ట్ర వైపు వెళుతున్న కారు తేజస్వీరావు బైకును ఢీకొట్టడంతో అక్కడికి అక్కడే మృతి చెందాడన్నారు. తేజస్వీరావు అంత్యక్రియలు ఆదివారం పట్టణంలోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చి స్మశాన వాటికలో స్నేహితులు, బంధువులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నీటి వీడ్కోలు పలికారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న బస్సు ఇద్దరికి తీవ్ర గాయాలు

### మరో 8 మందికి స్వల్ప గాయాలు

**కొండపాక, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** అగి ఉన్న లారీని వెనక వైపు ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీ కొని ఇద్దరికి తీవ్ర గాయాలు, మరో 8 మందికి స్వల్ప గాయాలైన సంఘటన రాజీవ్ రహదారిపై దుద్దెడ శివారులోని శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత టోల్‌గెట్ వద్ద చోటు చేసుకుంది. 108 అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాలు. శనివారం ఉదయం శంషాబాద్‌కు చెందిన వారు ఒ ప్రైవేట్ ట్రావెల్ బస్సులో కరీంనగర్‌లోని బంధువుల పెళ్లికి వెళ్ళి తిరిగి హైదరాబాద్ తిరిగి వెళ్తుండగా దాదాపు రాత్రి 2.30 గంటల సమయంలో టోల్‌గెట్ వద్ద అగి ఉన్న లారీని వెనక వైపునుండి ఢీ కొట్టడంతో బస్సులోని 10 మందికి గాయాలుకాగా అందులో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. గాయాలైన వారికి అంబులైన్స్‌లో మెడికల్ టెక్నిషియన్ మహేందర్ చికిత్స అందిస్తు సిద్దిపేటకు తరలించినట్లు వివరించారు.





అగి ఉన్న లారీని ఢీ కొట్టడంతో ధ్వసమైన ట్రావెల్ బస్సు



శుక్లవర్ధన్‌రెడ్డికి నియామక పత్రం అందచేస్తున్న ఎంపి శెట్కార్

## క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జిగా శుక్లవర్ధన్‌రెడ్డి

**జహీరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** పట్టణంలోని జహీరాబాద్ ఎంపి సురేష్‌శెట్కార్ కార్యాలయ ఇంచార్జిగా కాంగ్రెస్ నాయకులు శుక్లవర్ధన్‌రెడ్డిని నియమిస్తూ శనివారం ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ నియామకపత్రాన్ని శుక్లవర్ధన్‌రెడ్డికి అందచేశారు. ఈ సందర్భంగా ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ మాట్లాడుతూ ఎంపి నియోజకవర్గంలోని 7 శాసన సభ నియోజకవర్గాల ప్రజలు తమ సమస్యలను కార్యాలయ ఇంచార్జి శుక్లవర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేందుకే కార్యాలయ ఇంచార్జిని నియయించినట్లు పేర్కొన్నారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ఈనెల 27వ తేదీన వరంగల్‌లో ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బిఆర్ఎస్ రజత్సోవ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల స్థాయి సన్నాహక సమావేశం కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాణిక్‌రావు పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ రజతోత్సవ సభలో మాజీ సిఎం కెసిఆర్ ప్రజలకు భవిష్యత్ గురించి దిశానిర్దేశం చేయనున్నారని, అందుకు సభకు జహీరాబాద్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో చేరుకుని సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ కమిటి చైర్మన్ విజయ్ కుమార్, నియోజకవర్గంలోని ఆయా మండలాల అధ్యక్షులు సంజీవ్‌రెడ్డి, తట్టు నారాయణ, వెంకటేశం, పాక్స్ చైర్మన్ మచ్చేందర్, మొగుడంపల్లి మండల మాజీ పార్టీ అధ్యక్షులు నారాయణ, ప్రధాన కార్యదర్శి గోపాల్, మాజీ సర్పంచ్‌లు ఈశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్, రామ్‌శెట్టి, సితారంరెడ్డి, సంజు, మాజీ ఎంపిటిసి సభ్యులు భరత్‌రెడ్డి, షకీల్, చందు, జావవ్, కిషన్ పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే



బీరప్పస్వామి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దుదగొండ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీబీరప్పస్వామి, ఉరదమ్మ అమ్మవారి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటి బాధ్యులు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా హోమాలు, యజ్ఞాలు, పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు దిగంబర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, రాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంపల సిద్దారెడ్డి, సంగన్న, వినోద్ పాటిల్, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రకాంత్, కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలు కాపాడదాం : హరికృష్ణ



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** : పార్లమెంట్ సాక్షిగా బిజెపి నాయకులు డాక్టర్ బి,ఆర్.అంబేద్కర్‌ను అవమానపరిచారని..అంబేద్కర్‌ను అవమానపరిచిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ డిమాండ్ చేశారు. జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా 13వ రోజు ఆదివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బచ్చాయిపల్లి, రాఘవాపూర్, బస్వాపూర్ గ్రామాలలో భారీ పాదయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ రాజ్యాంగ విలువలు కాపాడదామని ప్రతిజ్ఞ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రలో అన్ని వర్గాల ఉత్సహంగా పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పూజల గోపికృష్ణ, కలీం, సాంబమూర్తి, కనకయ్య, మహిపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, రాకేస్, అరవింద్, రాములు ఏర్ర మహేందర్ పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 13,ప్రభాతవార్త :** వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు,నిమ్మరసం వితరణ కేంద్రాలు ఎంతో దోహదం చేస్తాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తాలో బిఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొంగు రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం,నిమ్మరసం వితరణ కేంద్రాన్ని ఆయన ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బొంగు రాంరెడ్డి, బొంగు నవీన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాజనర్సు, కౌన్సిలర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## పథకాల అమలులో విఫలమైన కాంగ్రెస్

**పుల్‌కల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ఆచరణకు సాధ్యం కాని హామీలు చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చేసిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నగేష్‌గౌడ్ అన్నారు. ఈనెల 27న హన్మకొండ సమీపంలోని ఎల్కతుర్తి వద్ద నిర్వహించే బిఆర్ఎస్ బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలను సన్నద్దం చేసే కార్యక్రమంలో భాగంగా ఆదివారం గొంగ్లూర్ సమావేశంలో నగేష్‌గౌడ్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ 420 హామీలను చేసిందని, అధికారంలోకి వచ్చాక ఏఒక్క హామిని అమలు చేయలేదని దుయ్యబట్టారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్ల రూపంలో గుణపాఠం చెప్పడం తథ్యమని, అన్ని సీట్లను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు, మద్దతు దారులు కైవశం చేసుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు.

# రెడ్డిల్లోనూ పేదవారు ఉన్నారు : హరీష్‌రావు





మాట్లాడుతున్న హరీష్‌రావు

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 13,ప్రభాతవార్త :** అన్ని కులాల్లో పేదవారు ఉన్నట్లుగానే రెడ్డిల్లోనూ పేదవారు ఉన్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం, సన్మాన కార్యక్రమం ఆదివారం రంగధాంపల్లి రెడ్డి సంక్షేమ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని నూతన కార్యవర్గాన్ని సన్మానించి మాట్లాడారు. సిద్దిపేట రెడ్డి సంక్షేమ సంఘం ద్వారా పేద రెడ్డి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. పేదరికంలో ఉన్న వారికి పైకి తేవాడానికి కృషి చేయాలన్నారు. పేద రెడ్డి విద్యార్థుల చదువులకు రెడ్డి సంఘం సహకారం అందించాలన్నారు. చదువే పేదరికాన్ని దూరం చేస్తుందన్నారు. రెడ్డి సంక్షేమ సంఘానికి భవిష్యత్‌లో ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం నూతన అధ్యక్షులు వంగ తిరుమల్‌రెడ్డి, నూతన కార్యవర్గంతో పాటు సంఘం ప్రతినిధులు కూర మాణిక్యరెడ్డి, సత్యనారాయణరెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, వంగ నాగిరెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, నాగరాజురెడ్డి, నాయిని నర్సింహరెడ్డి, ఎడ్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

**రాంపూర్ రథోత్సవంలో పాల్గొన్న హరీష్‌రావు**

**నంగునూర్‌లో..**

నంగునూర్ మండలపరిధిలోని రాంపూర్‌లో ఆదివారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు పాల్గొని శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ చొరవతో నంగునూర్ మండలాన్ని అభివృద్ధి చేసుకున్నామన్నారు కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కులు పాల్గొన్నారు.

## బిజెపితోనే అన్ని వర్గాలకు న్యాయం

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** బిజెపితోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల పరిధి చందంపేటలో చలో గావ్-ఛలో బస్తీ కార్యక్రమం మండలాధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గావ్ ఛలో-బస్తి ఛలో కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి బిజెపి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించినట్లు తెలిపారు. మోది పాలన పట్ల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, సుధాకర్, దశరథం, రవి,మెడి శ్రీనివాస్, శ్రీనివాస్, నరేష్, మధు, నవీన్ గౌడ్, విఠల్, మహేష్ యాదవ్, రమేష్, రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మల్లన్న ఆలయం

**కొమురవెల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శనానికి ఆదివారం భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో ఆలయ భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారికి భక్తులు పట్నాలు వేసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో అన్నపూర్ణ దగ్గరుండి ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఏఈవో బుద్ది శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, సూపరింటెండెంట్లు సురేందర్‌రెడ్డి, శ్రీరాములు,ఆలయ సిబ్బంది, ఒగ్గు పూజారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడావిజేతలకు బహుమతుల ప్రదానం





క్రీడా విజేతలకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత మూడు మాసాలుగా కొనసాగిన వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు శనివారం రాత్రి మేరు ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు హాజరై క్రీడాకారులకు బహుమతులు అందచేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ క్రీడలు స్నేహ, సోదర భావాలను పెంచడంతో పాటు ఆరోగ్యంగా ఉండే అకాశాలు ఉంటాయన్నారు. తెల్లాపూర్‌కు పోస్టాఫీసును ప్రజల అడిగిన వెంటనే మంజూరు చేయిచానని, త్వరలోనే అంబులెన్స్‌ను మంజూరు చేస్తున్నట్లు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. నేషనల్ సేమెంట్ కార్పొరేషన్ వారు అందచేసిన ల్యాప్‌టాప్‌లను పేద విద్యార్థులకు ఎంపి అందచేశారు. తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వర్‌గారి రమణ మాట్లాడుతూ తెల్లాపూర్‌లో ఏ సమస్య వచ్చినా టెనా ముందుండి అధికారులు, నాయకులు దృష్టికి తీసుకుపోయి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటుందన్నారు. క్రీడా పోటీల్లో మొదటి సంవత్సరం 600, రెండో సంవత్సరం 890, ఈ సంవత్సరం 1000 వేయి మందికి పైగా క్రీడాకారులు వివిధ పోటీల్లో పాల్గొన్నారని రమణ పేర్కొన్నారు.=

## బసవేశ్వర జయంతిని జయప్రదం చేయండి

**నారాయణఖేడ్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** పట్టణంలో ఈ నెల 30వ తేదీన బసవేశ్వర జయంతి కార్యక్రమాలను విజయవంతం చేద్దామని వీర శైవ లింగాయత్ సమాజ్ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం నారాయణఖేడ్ పట్టణంలో బసవేశ్వర జయంతి నిర్వహణపై సమావేశం నిర్వహించి చర్చించారు. బసవేశ్వర జయంతిలో నిర్వహించే ఊయల కార్యక్రమం, ప్రత్యేక పూజలు, శోభయాత్ర, సాంస్క ృతిక కార్యక్రమాల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా బసవేశ్వర చౌరస్తాలో నూతనంగా నిర్మించే విగ్రహ పునర్నిర్మాణ పనులు ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, మాజీ ఎమ్మెల్యేలు, సమాజ్ నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్,నాగిశెట్టి, బిఎస్ వీర్ శెట్టి శివానంద్, జగదీష్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ నిర్వహించిన బిజెపి నాయకులు

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** పట్టణంలోని గోల్కొండ వీధి వార్డ్ నెంబర్ 27 లోని బస్తీ దవాఖాన వద్ద గల అంబేద్కర్ విగ్రహం దగ్గర స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని బిజెపి నేతలు నిర్వహించారు. తదనంతరం విగ్రహాలకు పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీ బీబీ పాటిల్, మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు రాధా మల్లేష్ గౌడ్, నాని ప్రసాద్, రంజిత్ రెడ్డి, మెదక్ జిల్లా బీజేవైఎం నాయకులు సతీష్, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, యువ మోర్చా నాయకులు, బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలి

### - మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**సిర్గాపూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయంతానికి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో చేరుకుని సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సూచించారు. ఆదివారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్‌రావు పాటిల్, మాజీ ఎంపిపి ఉపాధ్యక్షులు మాధవరావు, మాజీ సర్పంచ్‌లు సాయి గౌడ్, రవీందర్, బాలాజీ, నారాయణ, విజయ్, మాజీ ఎంటిటిసి సభ్యులు రమేష్, మాజీ ఉప సర్పంచ్ భూషణం, గ్రామపార్టీ అధ్యక్షులుయావరావు, నర్సాగౌడ్, నార్య నాయక్, విఠల్‌రెడ్డి మల్గొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

## మూలమలుపు వద్ద పొదల తొలగింపు

**పుల్‌కల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల నివారణకై మండల పరిధిలోని ముదిమాణిక్యం-మిన్‌పూర్ గ్రామాల శివారు సరిహద్దు మూలమలుపు వద్ద పెరిగిన చెట్లను, ముళ్ల పొదలను ఆదివారం ఎస్ఐ క్రాంతి కుమార్ ఎక్స్‌వేటర్ సహకారంతో తొలగింపు చేశారు. సంగారెడ్డి-సింగూరు ప్రధాన రహదారి ముదిమాణిక్యం మూలమలుపు ప్రమాదాలకు నెలవుగా మారడంతో ప్రమాదాన్ని పసిగట్టిన ఎస్ఐ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ముళ్లపొదలను తొలగింప చేశారు. మూలమలుపు వద్ద చెట్లను, పొదలను ఎస్ఐ తొలగిస్తున్నట్లు తెలుసుకున్న మండల ప్రజలు ఎస్ఐని ప్రత్యేకంగా అభినందించారు.

## క్రీడాకారులకు బహుమతులు అందచేత

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కారముంగిలో రత్నమ్మ అనేప్ప ట్రస్టు ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభచాటిన క్రీడాకారులకు ఆదివారం బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ సంఘం మండల అధ్యక్షులు గడ్డె సంగుశెట్టి, అనిల్, సూర్యకాంత్ పాటిల్, సుభాష్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

**నర్సాపూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా నర్సాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా రెడ్డి మాట్లాడుతూ ఎక్కడైనా ఏ సమయంలోనైనా అగ్ని ప్రమాదాలు జరిగితే ఫోన్ చేయగానే స్పందించి వెంటనే వచ్చి అగ్ని ప్రమాదాలు నివారిస్తుందన్నారు. ఈ మేరకు అగ్నిమాపక వారోత్సవాలు ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు వారోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. అగ్ని ప్రమాదాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఏ విధంగా ఫోన్ చేయాలి తదితర విషయాలను అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరిగిన 101 నెంబర్ కు ఫోన్ చేసి అగ్నిమాపక కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతా రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది లీగల్ ఫైర్ మాన్ ఐలయ్య, ఫైర్‌మెన్ జానారెడ్డి, వెంకటేశం, ఆపరేటర్ అనిల్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యం గౌడ్, బాల్ రెడ్డి,రింగుల ప్రసాద్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి మరమ్మతులు

**నర్సాపూర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** నేడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నర్సాపూర్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ పైడి శ్రీధర్ గుప్తా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరమ్మతులు చేయించారు. నర్సాపూర్ పట్టణంలోని చౌరస్తా నడి కూడలిలో ప్రతిష్టించిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని జాతీయ రోడ్డు నిర్మాణం నేపథ్యంలో అంబేద్కర్ విగ్రహంతో పాటు అన్ని విగ్రహాలను నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్ పార్క్ లో ఉంచారు. అయితే ఈ విగ్రహాలకు జయంతులు వర్ధంతులు వచ్చిన సమయంలోనే ఈ విగ్రహాలను శుభ్రపరిచి కార్యక్రమాలు ముగించుకొని చేతులు దులుపుకునేవారు . ఈ విగ్రహాలు కొన్ని చిన్నచిన్న పగుళ్లు రాగా ఎవరు పట్టించుకోలేదు. ఈ క్రమంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ పైడి శ్రీధర్ గుప్తా స్పందించి తన సొంత డబ్బుల ఖర్చులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరమ్మతులు చేయించి కలర్స్ వేయించారు. నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఆయనకు ప్రత్యేక నివాళు లర్పించనున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి మరమ్మత్తులు చేయించిన పైడి శ్రీధర్ గుప్తను పలువురు అభినందించారు.

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్చను అందిస్తున్న భారత రాజ్యాంగాన్ని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర పన్నిందని కాంగ్రెస్ పార్టీ అక్బర్‌పేటభూంపల్లి మండల కో ఆర్డినేటర్ గాంధారి నరేందర్‌రెడ్డి ఆరోపించారు. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ అధిష్టానం పిలుపుమేరకు సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణలో అన్ని గ్రామాల్లో రాజ్యాంగా పరిరక్షణ యాత్రను స్థానిక నాయకులు, కార్యాకర్తలు నిర్వహించడం జరుగుతుంది. ఆదివారం అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని చిన్ననిజాంపేట, రామేశ్వరంపల్లి, కూడవెల్లి, తాళ్లపల్లి, నగరం, పోతారెడ్డిపేట గ్రామాల్లో జై భీమ్, జై బాపు, జై సంవిదాన్ అంటూ వీధిల్లో తిరుగుతూ గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి రాజ్యాంగా పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ చర్యలు చేపడుతూ ప్రజల హక్కులను విస్మరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మాతో కలసి రావాలని పిలునిచ్చారు. అనంతరం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో వారాంతపు సంతలో చేపలు కట్ చేసే చిరు వ్యాపారి కూతిరి లక్ష్మి ఇంట్లో తెలంగాణ సర్కార్ అందించిన సన్న బియ్యంతో సంపత్తి భోజనాలు పెట్టింది. సన్న బియ్యంతో రాష్ట్రంలో పేదల కడుపు నింపుతున్న సిఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వాని లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి మేమే సన్న బియ్యం అందిస్తున్నం అంటూ తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రల్లో సన్న బియ్యం ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ సర్కార్ అదనపుఖర్చు భరించి రాష్ట్ర ప్రజలకు సన్న బియం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామిగౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి ఏలూరి కమలాకర్, మండల ప్రధాన కార్యదర్శి కోనాపురం బాలు యాదవ్, మాజీ సర్పంచ్ గుండా శంకర్, మహిళ అధ్యక్షురాలు కూతురి సుమలత, నాయకులు బాలాగౌడ్, రెడ్డి బాల్ నర్సింలు, బాల్తే వెంకటేష్ యాదవ్, ప్రతాప్, శ్రీధర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు దృశ్యం

## సిర్గాపూర్‌లో జై బాపు.. జై సంవిధాన్...

**సిర్గాపూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆదివారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులు గ్రామంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటామని గ్రామస్థులతో కలిసి నాయకులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మనీష్‌పాటిల్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ పాటిల్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు కృష్ణ, జమీల్, అజీమ్ హుస్సేన్, తుకారాం, రాజు, ఏసు, గణపతి, నవీన్,తుజరావు పాటిల్, సంతోష్, శంకర్ పాల్గొన్నారు.

## షష్టమి వార్షికోత్సవానికి ముస్తాబైన ఆలయం

**మనూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బాదల్‌గావ్‌లో పంచలింగేశ్వర ఆలయం షష్టమ వార్షికోత్సవాలకు అంగరంగ వైభంగా ముస్తాబవుతోంది. ఈ నెల 19న సాయంత్రం 6.15 గంటలకు సంగీత్ దర్బార్, 20వ తేదీ ఉదయం 4.45 గంటలకు సుప్రభాత సేవ, ఆవాహిక మడపారాధన, రుద్రాభిషేకం, అభిషేకం, గణపతి పూజ, నవగ్రహ సహిత, రుద్రహోమం, ఉదయం 10.45 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, మధ్యాహ్నం 12 గంటలకు నాట్యానందం కళాబృంధంచే భరత నాట్యం ప్రదర్శన కార్యక్రమాలు సకల మతస్థాపిత సద్గురువు కాశీనాథ బాబా ఆధ్వర్యంలో కొనసాగుతాయన్నారు.

## భూషణం కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**మనూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దుదగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భూషనం సతీమణి అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స అందుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదివారం ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దుదగొండ గ్రామానికి చెందిన గోపాల్‌రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే గోపాల్ రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్‌లు దిగంబర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, రాజు న్యాయవాది సంగన్న, వినోద్ పాటిల్, మోహన్‌రెడ్డి, చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

## బసవ సేవా సదన్‌లో వైద్య శిబిరం

**సదాశివపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** పట్టణంలోని వీరశైవ సమాజం, శ్రీజగద్గురు పంచాచార్య బసవ సేవాసదన్, చౌకీ మఠం ఆధ్వర్యంలో ఆదివారం జగజ్యోతి మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలను పురస్కరించి నిర్వహించి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని యశోద ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరానికి చేరుకున్న ప్రజలకు ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన ఆసుపత్రివర్గాలను సమాజం తరపున ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వీరశైవ సమాజం అధ్యక్షులు చీల మల్లన్న, ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం, గౌరవ అధ్యక్షులు బోడగామా శ్రీశైలం, కోశాధికారి పులమామిడి వీరేశం, ఉపాధ్య క్షులు గంతల బసవరాజ్, తుమ్మలపల్లి శంకర్, పులిమామిడి సుధాకర్, నాగరాజు, సంగమేశ్వర్, చందు స్వామి, మహేష్ స్వామి, రాజు పాల్గొన్నారు.

## ముగిసిన సిద్దేశ్వర స్వామి జాతర ఉత్సవాలు

**ఝరాసంగం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పొట్టిపల్లి గ్రామంలో కొనసాగిన శ్రీసిద్వేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిసాయి. ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పల్లకి సేవ, అభిషేకం, నిత్య పూజలు నిర్వహించి అగ్ని దేవతకు ఆహ్వానం పలికారు. భక్తులు స్వామి వారిని స్మరిస్తూ అగ్నిగుండం ప్రవేశం చేశారు. ఉత్సవాలను పురష్కరించుకుని ఆలయ ఆవరణలో ఆధ్యాత్మిక, ధర్మ సభ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జాతర ఉత్సవాలు బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు వైరాగ్య శిఖామణి 1008 అవదూత గిరి మహారాజ్(అప్పగారు), మహామండలేశ్వర ఇద్వేశ్వరా నందగిరి, ధనశ్రీ, తంగెడుపల్లి, న్యామతాబాద్ ఆశ్రమాల పీఠాధిపతులు, జహీరాబాద్ డివిజన్ పరిధిలోని ఆయా గ్రామాల భక్తులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## విద్యుత్ అధికారులను సస్పెండ్ చేయాలి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు

**పుల్‌కల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** రైతు రమావత్ మృతికి కారకులైన విద్యుత్ అధికారులను సస్పెండ్ చేస్తూ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మీన్‌పూర్ తండాకు చెందిన రమావత్ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కరెంట్‌షాక్‌కు గురై మృతి చెందారని అన్నారు. విద్యుత్ అధికారులను సస్పెండ్ చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

## చౌటకూరులో దరఖాస్తుల స్వీకరణకు హెల్ప్‌డెస్క్

**చౌటకూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** రాజీవ్ యువ వికాస్ ధరఖాస్తులను స్వీకరించేందుకు హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటుచేసినట్లు ఎంపిడిఓ కె.శంకర్ తెలిపారు. అర్హులైన యువతీ, యువకులు ప్రభుత్వం సూచించిన తేదీ లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకుని దరఖాస్తు పత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో అందచేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాస్ పథకానికి ఎసీ, ఎస్టీ, బిసి, మైనార్టీలతో పాటు ఈబీసీ, ఈడబ్ల్యుఎస్ వర్గాలకు చెందిన వారు ధరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. 1లక్షా 50 వేలలోపు ఆదాయం ఉన్న అభ్యర్థులు ధరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. ధరఖాస్తు చేసుకునేందుకు ఎలాంటి అనుమానాలు ఉన్నా మండల పరిషత్ కార్యాలయంలో నివృతి చేస్తామని ఎంపిడిఓ కె శంకర్ మండల ప్రజలకు సూచించారు.

## విగ్రహావిష్కరణ కరపత్రం విడుదల

**సదాశివపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** పట్టణంలోని కశక్తి వెంచర్‌లో ఏర్పాటు చేసిన విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడి విగ్రహాన్ని బసవ జయంతి పర్వదినాన ఆవిష్కరించే కరపత్రాలను వీరశైవ సమాజం చౌకి మఠంలో ఆదివారం అధ్యక్షులు చీలమల్లన్న, పిల్లోడి విశ్వనాథం, గౌరవ అధ్యక్షులు గందిగ రాజు, ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీరశైవులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## అబద్దాలు..అక్కసు..కడుపు మంట హరీష్‌రావు నైజం

### టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

**నంగునూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** అబద్దాలు..అక్కసు..కడుపు మంట..హరీష్‌రావు నైజం అని టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ అధికారం కోల్పోయినప్పటినుంచి హరీష్‌రావు రోజు 99 అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజకీయ పబ్బంగడుపుతున్నారే తప్ప ఆయన ఒరగబెట్టిందేమి లేదన్నారు. కాళేశ్వరం కూలిపోయి నీళ్ల లేవన్న మాట నిజం కాదా అని ప్రశ్నించారు. మానేరు నుంచి అన్నపూర్ణ ప్రాజెక్టు ద్వారా అంతగిరి నుంచి రంగనాయకసాగర్‌కు నీరు వస్తుంటే సిగ్గు లేకుండా రెండు మూడు రోజుల కోమారు సిద్దిపేటకు కాళేశ్వరం నీళ్లొస్తున్నాయని మాటి మాటికి చెప్పడం సరికాదన్నారు. సన్న బియ్యం పథకంతో మాజీ సిఎం కెసిఆర్‌ను ప్రజలు మర్చిపోయారని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి పేదల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలనుచూసి బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు.

## ఏడుపాయల్లో భక్తులు కోలాహలం

**పాపన్నపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో కోలాహలంగా మారింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి ఒడిబియ్యం, కుంకుమార్చాన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఇఓ చంద్రశేఖర్, సిబ్బంది శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, శ్యాంరావు, బత్తిని రాజు, నర్సింలు, వరుణాచారి ఏర్పాట్లు చేశారు. అర్చకులు శంకరశర్మ, పార్థివశర్మ, రాముశర్మ, నాగరాజుశర్మ వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తన సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

## సదాశివపేటలో అక్కమహాదేవి జయంతి వేడుకలు

**సదాశివపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** వీరశైవ లింగాయత్ మహిళా సమాజం ఆధ్వర్యంలో ఆదివారం అక్కమహాదేవి జయంతి వేడుకలను భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. అక్కమహాదేవి విగ్రహానికి ఉదయం అభిషేకాలు, నిర్వహించి పూలమాలలువేసి జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో గంధిగారాజు, అధ్యక్షులు అన్నిశెట్టి జయప్రకాష్, ప్రధానకార్యదర్శి సిద్దికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, సమాజం సభ్యులురాచప్ప, రమేష్, రవి, సురేష్, శేఖర్, సతీష్, రవనప్ప, షాబాద్‌వీరన్న, వినోద్,విశ్వనాథ్, ప్రవీణ్, లోకేష్,మల్లేశం, వీరు, వైద్యనాథ్, నర్సింలు, నాగు, జిల్లా మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు అన్నపూర్ణ, కవిత, శశికళ,శిరీష, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్

### తలసాని శ్రీనివాస్ యాదవ్


మాట్లాడుతున్న తలసాని శ్రీనివాస్ యాదవ్

**కంటోన్మెంట్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరితో అన్ని వర్గాల ప్రజలు కష్టాలు, ఇబ్బందుల పాలు కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ విమర్శించారు. ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద సనత్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశం తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపినఘనత బీఆర్ఎస్ పార్టీ, అధినేత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పుట్టిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ పండుగను ఈ నెల 27 వ తేదీన ఘనంగా జరుపుకుందామని పిలుపునిచ్చారు. 27 వ తేదీన ఉదయం 10.00 గంటలకు అన్ని డివిజన్‌లలో తోరణాలు, జెండాలతో అత్యంత సుందరంగా అలంకరణచేసి జెండాలను ఆవిష్కరించాలని అన్నారు. అనంతరం వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి లో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రీదిళి నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనను చూసిన ప్రజలు మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. 15 నెలల పాలనతోనే అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం తో విసిగిపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్పొరేటర్‌లు కొలన్ లక్ష్మీ, కుర్మ హేమలత, టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ లు నామన శేషుకుమారి, అత్తిలి అరుణగౌడ్, ఆకుల హరికృష్ణ, అత్తిలి శ్రీనివాస్‌గౌడ్, కొలన్ బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేషన్ రాజు, హన్మంతరావు పాల్గొన్నారు.


అ ంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

## అంబేద్కర్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నివాళులు

**సికింద్రాబాద్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** సీతాఫల్మండి డివిజన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాలతో అభిషేకం చేసి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌లాంటి మహనీయులను కీర్తించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్, మేకల సారంగపాణి, బండ కార్తీక రెడ్డి, రాచమల్ల కృష్ణమూర్తి, నాగేశ్వర్ రెడ్డి, హరి, మేకల కీర్తి కిరణ్, శారద, భాస్కర్ గిరి, విద్యాసాగర్, గరికపోగుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సనత్‌నగర్ అన్నిరంగాల్లో అభివృద్ధి : ఎమ్మెల్యే

**సికింద్రాబాద్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** సనత్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిచేసి ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకున్నానని మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం పద్మారావునగర్ పార్క్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో సనత్ నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలపాలనే లక్ష్యంతో పని చేశానని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కోట్లాది రూపాయల వ్యయంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టి నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న అనేక దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించినట్లు వివరించారు. పద్మారావు నగర్ పార్క్‌లో కూడా అన్ని రకాల అభివృద్ధి పనులు చేపట్టి అద్భుతంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, పార్క్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, లాయక్, జీకే రావు, విసి రావు, కృష్ణారావు, వెంకటేషన్ రాజు, వెంకటరమణ, అంబులెన్స్ సురేష్, శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ గౌడ్, గజ్జెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్‌దే : ఎమ్మెల్యే కాలేరు



మాట్లాడుతున్న కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరితో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఆదివారం గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యయంగా ఆవిర్బవించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని ఈ నెల 27న ఘనంగా జరుపుకుందామని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు తలసాని పిలుపునిచ్చారు. 27 వ తేదీన ఉదయం 9 గంటలకు అన్ని డివిజన్లలో తోరణాలు, జెండాలతో అత్యంత సుందరంగా అలంకరణ చేసి జెండాలను ఆవిష్కరించాలని సూచించారు. అనంతరం వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కేసీఆర్‌ను బలపర్చాలని కోరారు. 15 నెలల కాంగ్రెస్ పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని తెలిపారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నో సంవత్సరాల నుంచి పేదలు ఫుట్ పాత్ లపై చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## చిన్నతరహా పరిశ్రమలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** చిన్నతరహా పరిశ్రమల వ్యాపారవేత్తలకు అండగా ఉంటామని కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. ఆదివారం కూకట్పల్లి ప్రశాంత్ నగర్‌లోని రాజస్థాన్‌కి చెందిన చిన్నతరహా పారిశ్రామికవేత్తలు ప్రభుత్వం అత్యధికంగా అన్నిటికీ టాక్సులు విపరీతంగా పెంచిందని ముఖ్యంగా మున్సిపల్ టాక్స్ మూడు రెట్లు అధికంగా పెంచారని అడిగితే లంచాలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే కృష్ణారావు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వ్యాపారాలు నిర్వహించుకోవడం చాలా కష్టతరమవుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని కలిసి తెలిపారు. ఈ సందర్భంగా వారికి అండగా ఉండేందుకు ఆదివారం కూకట్పల్లి ప్రశాంత్‌నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతంలోని వారి వద్దకు వెళ్లి మీరు ధైర్యంగా ఉండాలని ఇక్కడున్న వారంతా తెలంగాణ ప్రాంతానికి చెందిన వారేనని మీ సమస్యలపై కచ్చితంగా పోరాడి మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అన్ని విభాగాల అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, చిన్న తరహా పరిశ్రమ పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉత్తమ బోధనలు అందించినప్పుడే మంచి ఫలితాలు

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి విద్య బోధనలు అందించాలని తద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఆదివారం కెపిహెచ్‌బి కాలనీ ఫంక్షన్ హాల్ దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన సునీత మెగా స్కూలును బండి రమేష్, కూకట్పల్లి ఏసిపి శ్రీనివాస్‌రావుతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యా ప్రమాణాల్లో మార్పులు వస్తున్నాయని వాటిని అందిపుచ్చుకొని విద్యార్థులకు బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రతినిధులు సునీత, విజయలక్ష్మీ ్మ, శివ చౌదరి, నలినీకాంత్, గోవిందు, అస్లాం, ఫణి కుమార్, అశోక్, జ్యోతి, సంధ్య, రజిత తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్ర జరుపుకోవడం సంతోషం

**పురానాపూల్, ఏప్రిల్ 13ప్రభాతవార్త:**

ప్రశాంత వాతావరణంలో హన్‌మాన్ శోభయాత్రను జరుపుకోవడం సంతోషదాయకమని పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ తెలిపారు. హన్‌మాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా డివిజన్ పరిధిలోని చిన్నబజార్‌లోని చారిత్రాత్మకమైన రామలక్ష్మన్, హన్‌మందిరం వద్ద రాత్రి ఏర్పాటు చేసిన శోభయాత్రను ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు ఆలయ పూజారి మురళీ, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కోల జనార్ధన్

## మహిళా అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** కాచిగూడలో గుజ్జ కృష్ణ అధ్యక్షతన సామాజిక ప్రజాస్వామ్య జెఎసి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘ చైర్మన్ కోల జనార్ధన్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా చేసిన పోరాటాల ఫలితంగా రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్ ఆదారంగా రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. అదే విధంగా గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఉన్న మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఈ బిల్లులో దేశంలో సగ భాగంగా ఉన్న మహిళలకు రిజర్వేషన్లు కల్పించకపోవడం దురదృష్టకరం అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించలేదన్నారు. మహిళా సాధికారత కోసం, మహిళలు వ్యాపార, పారిశ్రామిక రంగంలో ఎదుగడానికి, ఏ మాత్రం శ్రద్ధ తీసుకోలేదని విమర్శించారు. ఈ సమావేశంలో గోగులమండ స్వరూపను సోషల్ డెమోక్రటిక్ మహిళా సమాఖ్య చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. స్వరూప గతంలో అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ సికింద్రాబాద్ కమిటీ కో కన్వీనర్‌గా కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి పగిడ్యాల సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తంగెళ్లమూడి నందగోపాల్, మీనగ గోపి, ఉదయ్‌నేత పాల్గొన్నారు.

## పందెన్‌వాగు సమస్య పరిష్కారానికి కృషి

### బిఆర్ఎస్ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ

**నార్సింగి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పందెన్‌వాగు సమస్య పరిష్కారం కోసం మేము శక్తివంచన లేకుండా కృషి చేస్తామని మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు. గుడ్‌మార్నింగ్ మణికొండ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ పరిధిలోని పందెన్‌వాగు, ది ట్రయల్స్ గేటెడ్ కమ్యూనిటీ, ట్రైల్స్ గేటెడ్ కమ్యూనిటీ, పంచవటి కాలనీలలో బిఆర్ఎస్ ప్రతినిధుల బృందం పర్యటించి, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా పందెన్‌వాగు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరారు. పందెన్‌వాగు వలన వర్షాకాలంలో వరదనీరు పొంగి మా ఇళ్లలోకి వస్తుందని, వేసవి కాలంలో దోమల ఉత్పత్తి కేంద్రంగా మారిందని, దుర్వాసన వెదజల్లుతుందని స్థానిక ప్రజలు పేర్కొన్నారు. ఈ వాగు పరిసర ప్రాంతాలలోని ప్రజలు నిత్యం అనారోగ్యాలపాలవుతున్నారని వివరించారు. ఈ వాగుపై కాంక్రిట్ శ్లాబును నిర్మించాలని స్థానికులు కోరారు. అలాగే పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 10.లో ఉన్న సంగీత అపార్టుమెంట్ వద్ద పందెన్‌వాగును షేక్‌పేట్ నాలా వైపుకు మళ్లించాలని తెలిపారు. అలాగే ది ట్రైల్స్ గేటెడ్ కమ్యూనిటీ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజలు తెలిపిన సమస్యలన్నింటిని సావధానంగా విన్న తరువాత సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ మీరు మా దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలన్నింటిని నోట్ చేసుకున్నామని, సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా మావంతు ప్రయత్నం చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉపేంద్రనాథ్‌రెడ్డి, శ్రీకాంత్, కిరణ్, బాబు, భానుచందర్, రామ సుబ్బారెడ్డి, సుమనళిని, బాలాజీ, శ్రీనివాసాచారి, రమణమూర్తి, తిరుపతి, గోపిసాగర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## “నాన్న బ్రో” కథానిక సంపుటి ఆవిష్కరణ

**చిక్కడపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** హైదరాబాద్: రామదాసు సాహితీ కళా సేవా సంస్థ ద్వితీయ వార్షికోత్సవం ఈ నెల 13వ తేదీ ఆదివారం నాడు చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెంట్రల్ జోన్ ట్రాఫిక్ అదనపు డీసీపీ తేజావత్ రామదాసు, భుగర్భవనరాల శాఖ విశ్రాంత డైరెక్టర్, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వి.డి. రాజగోపాల్, రామకృష్ణ చంద్రమోళి, గంటా మనోహర్ రెడ్డి, ప్రముఖ రచయిత్రి డాక్టర్ రాధ కుసుమ హాజరై ప్రసంగించారు. రెండు సంవత్సరాలుగా లాభాపేక్ష లేకుండా ఎంతో మంది కవులను ప్రోత్సహిస్తూ సంస్థ చేస్తున్న కృషిని ముఖ్య అతిథులు అభినందించారు. ఇప్పటివరకు సంస్థ తరపున 22 పుస్తకాలు ప్రచురించగా, “రామదూత సాహితీ క్షేత్రం“ను స్థాపించి గత ఎనిమిది నెలలుగా వారపత్రికను విజయవంతంగా కొనసాగిస్తున్నామని వ్యవస్థాపక అధ్యక్షులు దూత రామకోటేశ్వరరావు వివరించారు. ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా 69 మందికి ప్రతిష్టాత్మక బిరుదుల ప్రదానం చేయడంతో పాటు, ఆ వివరాలన్నీ ప్రత్యేక పుస్తక రూపంలో తీసుకువచ్చారు. అంతేకాక, ఈ సందర్భంగా దూత రామకోటేశ్వరరావు రచించిన “నాన్న బ్రో“ కథానిక సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిసమ్మేళనం, సన్మాన కార్యక్రమాలతో కూడిన ఈ వేడుక కళాభిమానులను, కవులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో భీమా శ్రీనివాసరావు, డా. రవీంద్రబాబు అరవా, మోటూరి నారాయణరావు, ఎం.వి. చంద్రశేఖరరావు, గజవెల్లి సత్యనారాయణ స్వామి, మోదేపల్లి శీనమ్మ, దూత రామలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.


అవయవ గ్రహీతలతో అంకుర్, సంస్థ ప్రతినిధులు చతుర్వేది, డి.రమేష్, దిలీప్, అభిషేక్, సుభాష్‌జీ, కిరణ్, అల్కాజీ తదితరులు

### ఉచిత కృత్రిమ అవయవ దానంతో

## 104మంది జీవితంలో వెలుగు

**నాంపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** అంతర్జాతీయంగా పేరొందిన సామాజిక సేవాసంస్థ జూనియర్ ఛేంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ జెసిఐ బంజారా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన లింబ్స్ ఫర్ లైఫ్ ప్రాజెక్ట్ 365 ప్రకారం ఆదివారం ఉదయం రెడ్‌హిల్స్‌లోని ఎఫ్‌టిసిసిఐ ఆడిటోరియంలో వివిధ కారణాలతో అవయవాలు కోల్పోయిన పేదలైన నిర్భాగ్యులు 104మందికి తమ సంస్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉచితంగా కృత్రిమ అవయవదానం చేసి వారి జీవితాల్లో వెలుగునింపడం ఎంతో ఆనందం తృప్తిగా ఉందని, మానవసేవయే మాధవసేవ లక్ష్యంగా జెసిఐ పనిచేస్తుందని సంస్థ జాతీయ ఛైర్మన్ అంకుర్ జున్‌జున్‌వాలా అన్నారు. జెసిఐ బంజారా హైదరాబాద్, బంజారా హైదరాబాద్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు సర్వేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంకుర్ సంస్థ ప్రతినిధులు చతుర్వేది ఉటుకూర్, డి.రమేష్, దిలీప్ మల్లా, అభిషేక్ భక్కడ్, సుభాష్‌జీ, కిరణ్ బంటు, శ్రీనారాయణ్ సేవాసంస్థ అల్కాజీ తదితరులతో కలిసి జ్యోతి ప్రకాసనచేసి మాట్లాడారు. ఈ ప్రాజెక్టు కింద సంవత్సరంలోని 365 రోజుల్లో 365మంది ఉచితంగా అవయవదానం చేయాలని సంకల్పించామని, అయితే వార్షికోత్సవం సందర్భంగా ఈ సంవత్సరంలో జరిగిన 104 రోజులకుగాను 104మందికి ఉచితంగా అవయవాలను అందజేయడం జరిగిందని ఆయన వివరించారు. తమ సంస్థ ముఖ్యంగా సమాజంలో ఎంతోమంది వికలాంగులు అవ్వడానికి గల కారణాలను ఒక నిపుణుల కమిటీ ఏర్పాటుచేసి అన్వేషించి ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా ప్రభుత్వానికి నివేదికను అందజేసి వికలాంగుల సంఖ్య తగ్గించడానికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. అంతేకాక సంస్థ చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సవివరపరిచారు. తమ సంస్థలో అన్ని హోదాల్లో 40ఏళ్లలోపు యువకులే పనిచేస్తున్నారని, సామాజిక సేవా కార్యక్రమాల్లో యువతను మరింతగా ప్రోత్సహించడం ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహించడమే ధ్యేయంగా ముందుకుసాగుతున్నామని ఆయన స్పష్టం చేశారు. చివరిగా 104 అంగవైకల్యులకు ఉచితంగా అవయవాలను అందించారు.

### ప్రతి విద్యార్థి ఉన్నతంగా రాణించాలంటే

## కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరం

**చిక్కడపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి ఉన్నతంగా రాణించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా ముఖ్యమని ప్రముఖ విద్యావేత్త, ఐఐటిఎం డాక్టర్ లలితా ఆనంద్ చెప్పారు. చాలా మంది ర్యాంకుల కుస్తీలో పడి సమాజంలో ఏమి జరుగుతుందో తెలుసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతరులతో అన్ని విషయాలను షేర్ చేసుకోవాలని, అప్పుడే అన్నింటిపై అవగాహన వస్తుందన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ లా కాలేజీలో విద్యార్థులకు సెల్ఫ్ డెవలప్మెంట్ వర్క్ షాప్ నిర్వహించారు. కళాశాలల కరస్పాండెంట్ సరోజ వివేక్‌తో కలిసి డాక్టర్ లలితా ఆనంద్ హాజరై మాట్లాడారు. విద్యార్థిని విద్యార్థులు చదువుకు అధిక ప్రాధాన్యతనిచ్చి మనోధైర్యం కోల్పోతున్నారని, ట్రబుల్స్ వచ్చినప్పుడు ఎలా ఎదుర్కోవాలో తెలియక మధ్యలోనే ఆగిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంగ్లీష్‌తోపాటు మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోవద్దని కరస్పాండెంట్ డా సరోజ వివేక్ చెప్పారు. చదువుతోనే అభివృద్ధి అనే ఆకాంక్షతో విద్యాసంస్థలు నెలకొల్పి పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని తెలిపారు. లలిత ఆనంద్ రకరకాల ఆక్టివిటీస్ రూపం లో విద్యార్థులకు సెల్ఫ్ డెవలప్మెంట్ ఎలా అలవర్చుకోవాలి వివరించారు. మ్యూజికల్ చైర్ , యోగ, బనానా సర్జరీ , గ్రూప్ డిస్కషన్స్ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. పిపిటిరూపంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. చివరిగా విద్యార్థుల నృత్యప్రదర్శన అందరిని అలరించింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి కళశాల డైరెక్టర్ ప్రొఫెసర్ విష్ణు ప్రియా, ప్రిన్సిపాల్ డా.సృజన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు మంచి నడవికాను అలవర్చుకోవచ్చు అన్నారు.

## ఖానాపూర్‌లో ఘనంగా జరిగిన మట్టల ఆదివారం

**నార్సింగి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** గండిపేట మండలం ఖానాపూర్ గ్రామంలో “మట్టల ఆదివారం” కార్యక్రమం ఘనంగా జరిగింది. బాప్టిస్టు చర్చి ఖానాపూర్ సంఘ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ మట్టల ఆదివారం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని ఏసయ్య కీర్తనలు ఆలపించారు. ఫాస్టర్ రెవరెండ్ ప్రభుదాస్ మట్టల ఆదివారం ప్రాముఖ్యతను సంఘ కాపరులకు వివరించారు. విశ్వాసకులను ఏసుప్రభువు సదా కాపాడుకుంటూ వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు రామేశ్వరం నర్సిహ్మా, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో ‘జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్’

**నిజాంపేట్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 26, 30, 31, 32, 33వ వార్డులలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతి రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్, హరివర్ధన్‌రెడ్డి, భూపతిరెడ్డి మాట్లాడుతూ బిజెపి అసమర్ధ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో బస్తి నుండి బజారు వరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. డివిజన్, మండల, బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొలను శ్రీనివాస్‌రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎమ్‌సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను రాజశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి, వడ్డెర సంఘం మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు, రజక సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు నవ్య, జగదీష్‌యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, అంజాద్, లక్ష్మణ్, శ్రీనివాసరావు, యువ కిరణ్‌రెడ్డి, నాగిరెడ్డి, సాయికుమార్, వర్మ, మురళి తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్ర చేస్తున్న పార్టీ శ్రేణులు


మాట్లాడుతున్న దాసరి అజయ్‌కుమార్‌యాదవ్

### బిసిల రాజ్యాధికార సాధన కోసం

## ‘బిపి మండల్ రథయాత్ర’

**సైఫాబాద్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** బిసిల రాజ్యాధికార సాధన కోసం బిపి మండల్ జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 25 నుంచి రాష్ట్రంలో బిపి మండల్ రథయాత్రను చేపడతామని బిసి జన చైతన్య వేదిక, మండల్ అశయ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డా.దాసరి అజయ్‌కుమార్ యాదవ్ చెప్పారు. దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు బిసిలకు చేసింది ఏమిలేదని, రిజర్వేషన్‌లు కల్పించకుండా మోసం చేశాయని, ఎమ్మెల్సీ కల్వకుంట కవిత మద్యం కుంభకోణంలో లిక్కర్ రాణిగా గుర్తింపు పొంది జైలు పాలై అధికారం పోయిన తరువాత బిసి నినాదం ఎత్తుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఆరోపించారు. బిసి జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన బిపి మండల్ 42వ వర్ధంతి సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో మరో మండల్ ఉద్యమం రాబోతున్నదని, ఈ ఉద్యమంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల కులాల ప్రజలతో రాష్ట్రంలో బిసిని ముఖ్యమంత్రి చేసే వరకు ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి బిసిలపై నిజమైన ప్రేమ ఉంటే బిసిగా సిఎంగా, 9 మంది మంత్రులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. బిసిల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిన బిపి మండల్‌కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డును ప్రకటించాలని, ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరారు. ఈ సభలో బహుజన ముక్తి పార్టీ అధ్యక్షుడు దాస్‌రామ్‌నాయక్, వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బక్కన్న యాదవ్, ఆర్‌జెడి పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శోభాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్‌లకు ఘన నివాళి

**సికింద్రాబాద్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** బౌద్ధ నగర్ డివిజన్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు బీజేపీ నేతలు పాలతో అభిషేకం జరిపి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు దేశ స్వతంత్రంలో భాగస్వాములైన మహనీయుల అన్ని విగ్రహాలకు శుద్ధిచేసే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని, మహనీయులను స్మరించుకుంటూ దేశభక్తిని అలవర్చుకోవాలని బౌద్ధనగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి అర్ధ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల సారంగపాణి, మాజీ డివిజన్ అధ్యక్షులు హనుమంతుముదిరాజ్, కొమురయ్య, సాయ, దత్తు, సురేష్, అరవింద్, నాగరాణి, నాగమణి, మమత, సుప్రియ, దేవేందర్ పాల్గొన్నారు

**కంటోన్‌మెంట్‌లో...**

**కంటోన్మెంట్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** కంటోన్మెంట్లో అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేస్తున్న బిజెపి నేతలు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద మల్లికార్జున్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జి రామకృష్ణ లు పిలుపునిచ్చారు, బిజెపి పిలుపుమేరకు ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ వంశాతీలక్, అధికార ప్రతినిధి బిఎన్ శ్రీనివాస్, భానుక మల్లికార్జున్ లతోపాటు నియోజకవర్గంలోని వివిధ వార్డుల బిజెపి అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## చందానగర్ సిఐ విజయ్‌కు సత్కారం

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** చందానగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సుంకరి విజయ్‌ను పాపిరెడ్డినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా విజయ్‌ను కాలనీ వాసులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పాపిరెడ్డినగర్‌కాలనీలో నెలకున్న పలు సమస్యలపై బద్దం కొండల్‌రెడ్డితో పాటు వార్డు సభ్యులు పి.రాంబాబు, కాలనీ సభ్యులు లింగారెడ్డి, కే. రమేష్, వేణుగోపాల్‌రెడ్డి, ఎస్‌పిరెడ్డి, రమణయ్యలు సీఐకి వివరించారు. ఈ సందర్భంగా సీఐ సుంకరి విజయ్ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల అదుపుకు శక్తివంచనలేకుండా పనిచేస్తామన్నారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావ సభ విజయవంతం కోసం శ్రేణులకు దిశానిర్దేశం

**చిక్కడపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** బిఆర్ ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం రాంనగర్లో బిఆర్ఎస్ రాంనగర్ డివిజన్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే ముఠాగోపాల్, భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకుడు ముఠా జయసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పార్టీని స్థాపించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించాడని. గత పది సంవత్సరాలలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి దేశ, ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చారని అన్నారు. బహిరంగ సభకు డివిజన్ల వారీగా వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంద్రసేనారెడ్డి, ముదిగొండ మురళి, ముక్తా హుస్సేన్, గోక నవీన్, జ్ఞానేశ్వర్ గౌడ్, జనార్దన్, జయదేవ్, శివ కుమార్ యాదవ్, పుట్టమదుగు మధు, ప్రవీణ్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, వెంకటేష్ మహిళా నాయకులు నీలా, తులసి, కల్పనా పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలి

### ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్

**చిక్కడపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలని తెలంగాణ అసెంట్ ల్యాండ్ వెల్ఫేర్ అసోసియేషన్, దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ గాలికి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ అసెంట్ ల్యాండ్ వెల్ఫేర్ అసోసియేషన్, దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా అసైన్డ్ భూముల హక్కులకై ఈనెల 19వ తేదీన నిర వ్వహించి తలపట్టిన మహా ధర్నాకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరిం చారు. ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ 1977 పిఓటి చట్టాన్ని రద్దు చేయాలని, జిహెచ్ఎంసి పరిధిలో బస్తీలలోని ఇండ్లను క్రమబద్ధీకరించాలని, ఆన్లైన్లో రిజిస్టర్ కానీ అసైన్డ్ భూములను వెంటనే ఆన్లైన్ చేయాలని, అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను తిరిగి అసైన్డ్ దారులకే కేటాయించాలని డిమాండ్ చేశారు, జిహెచ్ఎంసి పరిధిలో మురికివాడలో నివసిస్తున్న పేదవారి ఇండ్లకు యాజమాన్య హక్కులు కల్పించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 20 లక్షల ఎకరాలకు పైగా అసైన్డ్ భూములు ఉన్నాయని, దాదాపు 16 లక్షల 50000 లబ్ధిదారులు కుటుంబాలు ఉన్నాయని అన్నారు. సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రోళ్ల శివయ్య, సలహాదారులు సుదర్శన్ రావు, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి శివయ్య ఆర్య క్షత్రియ, సిపిఎం నేత వెంకట్ రాములు, పద్మ, శంకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

**యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని గాయిత్రినగర్ సీనియర్ సిటిజన్ భవన్‌లో శ్రీ మంజూ ఆస్పత్రివారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగాను గాయిత్రినగర్ సంక్షేమ సంఘం, సీనియర్ సిటిజన్ ఫోరం సంయుక్తంగా ఏర్పాటు చేశారు. ఇందులో డయాబెటిక్ టెస్టులు, గైనకాలజి, గుండె వైద్య నిపుణులతో పాటు పలు రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరిత, డాక్టర్ గీత, డాక్టర్ అశ్విన్, డాక్టర్ సురేష్, మేనిజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్, చైర్మన్ శేషయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రజాక్, శివకుమార్ గౌడ్, సూరిబాబు, కాలనీ అధ్యక్షులు కృష్ణారావు, సంజీవరెడ్డి, కాశినాథచారి, ఉపేంద్ర పాల్గొన్నారు.

# నేడు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### జిల్లా వ్యాప్తంగ వేడుకల నిర్వాహణకు ఏర్పాట్లు
### జిల్లా స్థాయిలో అధికారికంగ అల్వాల్
### వెంకటాపూర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు



డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమం సోమవారం (14న) నిర్వహిస్తున్నందున దీనికి సంబంధించి జిల్లా వ్యాప్తంగ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా స్థాయిలో అధికారికంగ అల్వాల్‌లోని వెంకటాపూర్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. దీనిలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి డి.శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ఛీఫ్‌విప్ డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి, జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎంపి ఈటల రాజేందర్, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్సీలు, పలువురు ఎమ్మెల్యేలు, తెలంగాణసాంస్కృతిక సారధి చైర్‌పర్సన్ వి.వెన్నెల, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు,కార్పోరేటర్లు, సంబంధిత అధికారులు, పలు సంఘాల ప్రతినిధులు పాల్గొననున్నారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నారు. అదే విధంగ మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ పలు మండలాల్లో, మున్సిపాల్టీల్లో, గ్రామాల్లోనూ డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. గ్రామాల్లో,పట్టణాల్లో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద జయంతి వేడుకలు నిర్వహించటానికి దళితసేన,దళితసమాఖ్య, అంబేద్కర్ సంఘాల వారు తగు ఏర్పాట్లు చేశారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగ నిర్వహించటానికి ఇటు అధికారులు, అటు సంఘాల నాయకులు తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

## సన్న బియ్యంతో నిరుపేదల ఇళ్లల్లో ఆనందం
### పంపిణీ చేసిన పసుల బుచ్చయ్య



**నందిగామ,ఏప్రిల్13,ప్రభాతవార్త :** తెలంగాణప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ గ్రామాలలో లబ్ధిదారులు సంబరాలు చేసుకుంటున్నారు. నందిగామ మండలం బండోనిగూడెంలో ఆదివారం కాంగ్రెస్‌సీనియర్‌నేత పసల బుచ్చయ్య సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,ధనిక తారతమ్య భేదం లేకుండా సన్న బియ్యంతో వండిన సన్న బువ్వ తింటూ ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉన్నారన్నారు.దేశంలో ఎక్కలేని విధంగా తెలంగాణలో రేషన్ ద్వార సన్న బియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకమన్నారు. ఈ పథకాన్ని అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జాల్లగూడెం రాజు, ఉపాధ్యక్షుడు బక్కొల్ల యాదయ్య, మాజీఎంపీటీసీ జెట్ట శ్రీశైలం, ఆంజనేయులు,పసు పాండు, టీ పాండు, పి రత్నం, బండ శ్రీశైలం, తిరుపతయ్య, యాదయ్య, జే మల్లేష్, జే జనార్దన్, శ్రీను, తదితరులున్నారు.

## ముగిసిన మౌనేశ్వర స్వామి ఉత్సవాలు



హోమం నిర్వహిస్తున్న భక్తులు

**దుద్యాల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి సమీపంలో ఉన్న మౌనేశ్వరస్వామి వార్షికోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. చివరి రోజున స్వామివారికి ప్రత్యేక హోమం నిర్వహించారు. అనంతరం పంచామృతాభిషేకం ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. నిర్వాహకులు మోనయ్య చారి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామస్థులు, పాలకుల సహకారం ఉంటే ము ుముందు మరింత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. దేవాలయాలు అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## సెలవు రోజు ఆర్‌వైవి దరఖాస్తుల స్వీకరణ



**దుద్యాల్,ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టి నూతన పథకం రాజీవ్ యువవికాసం పథకంకు దరఖాస్తులు వెల్లువెత్తుతుండడంతో అధికారులు సెలవు రోజు కూడా విధులకు హాజరయ్యారు. ఆదివారము ఎంపీడీవో కార్యాలయం సూపరిండెంట్ శ్రీనివాసులు విధులకు హాజరై అభ్యర్థుల నుండి రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ు స్వీకరించారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూఆర్‌వైవి దరఖాస్తుల గడువు సోమవారంతోముగుస్తుండడంతో అభ్యర్థులు దరఖాస్తులు అందించడంతో ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని గ్రహించి పై అధికారుల నుండి ఆదేశాలు రావడంతో సెలవు రోజు కూడా విధులకు హాజరైనట్లు తెలిపారు. చాలామంది సెలవు రోజు అని భావించకుండా కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు అందించినట్లు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ చీఫ్ విప్

**షాబాద్,ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** వివాహ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. మండల పరిధిలోని ముద్దెముగూడ మాజీ ఉపసర్పంచ్ ఎర్రోనిగూడాకు చెందిన సామ ప్రతాపరెడ్డి కుమారుడు సామప్రశాంత్ రెడ్డి, సింధుజల వివాహవేడుకల్లో పాల్గొని నూతనవధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు

## ఉత్సవాలకు బిఆర్ఎస్ నేత ప్రోత్సాహం

**కొత్తూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** గ్రామ దేవతల ఆశీస్సులతో, ఆలయ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ రూ.51వేలు విరాళం అందజేశారు. కొత్తూర్ మండలంలోని పెంజర్లలో మే6,7వ తేదీల్లో జరగనున్న కోట మైసమ్మ గ్రామదేవత పండుగ సందర్భంగా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ తన నివాసంలో ఆలయ కమిటీ సభ్యులకు రూ.51వేల విరాళాన్ని అందజేసి తన భక్తిని చాటుకుని, గ్రామ ప్రజల అభినందనలు అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామ దేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరకుంటు న్నాన్నారు. సాంప్రదాయ పండుగలు మన సంస్కృతి పరిరక్షణకు ప్రతీకలు అన్నారు. భక్తిశ్రద్ధలతో జరిగే ఈ ఉత్సాహాలు ప్రజల మధ్య ఐక్యతను సాంఘిక సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. అదేవిధంగా గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో దేశాల రమేష్, దామోదర్‌రెడ్డి, జైపాల్, అర్జున్‌రెడ్డి, పిఎస్ఎస్ డైరెక్టర్ ఎమ్మె అజయ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమ్మరిగూడెం పాండు, జె.కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదలచేయాలి



**కొడంగల్,ఏప్రిల్ 13ప్రభాతవార్త:** గత 5 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సా ్కలర్‌షిప్‌లు,ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అద్యక్ష,కార్యదర్శులు రాజు,అక్బర్‌లు డిమాండ్ చేశారు.భారత ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా మహాసభలు జిల్లా కేంద్రంలో నిర్వహించినట్లు తెలిపారు.ఈ మహాసభలకు రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ కిరణ్ పాల్గొన్నట్లు పేర్కొన్నారు.జిల్లా కమిటీలో తే.నిరూప ,రాకేష్,అనిల్, కార్తిక్,అభిషేక్,రేహాన్,సిద్దు,నరేష్,నాగేష్‌లతో కలిపి 13 మందితో ఎన్నిక కావడం జరిగిందన్నారు.ఈ సందర ్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అద్యక్ష,కార్యదర్శులు రాజు,అక్బర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని,అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలనికోరారు.అలాగేజిల్లా కేంద్రంలోఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు,సంక్షేమ హస్టల్‌లకకు సొంత భవనాలు నిర్మాంచాలని,సంక్షేమ హస్టల్‌లోఉన్నసమస్యలనుపరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యరంగంలో ఉన్న సమస్యలను పరిష్కారానికి నిరంతరం ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని తెలిపారు.అలాగే ఈనెల 25,26,27తేదిల్లో జరిగే తెలంగాణా రాష్ట్ర మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. విద్యార్థులు పాల్గొన్నారు.

## 93వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



**శంకర్ పల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆ భూములను గిరిజనులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కొండకల్ తండా వాసులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం 93వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు మాట్లాడుతూ.. రిలే దీక్షలు చేస్తుంటే ప్రభుత్వానికి పట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు. గిరిజనుల భూములు లాక్కోవడంతోపాటు వారిపైనే అక్రమంగా కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## ఉత్సాహంగా హనుమాన్ విజయయోత్సవ ర్యాలీ



యంనంపేట్‌లో శోభాయాత్రలో పాల్గొన్న సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ఆంజనేయస్వామి స్ఫూర్తితో సమాజం ముందుకు వెళితే తప్పక విజయం సిద్ధిస్తుందని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ యంనంపేట్, కొర్రెములలో జరిగిన హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. జైహనుమాన్, శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. హనుమాన్ విగ్రహాలకు పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కాషాయం జెండాలు ప్రదర్శిస్తూ నినదాలు చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు. ఆధునిక సమాజంలోని అనేక ధోరణులకు అంజనేయస్వామి జీవితం ఆదర్శమని ఆయన పేర్కొన్నారు.



ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్‌లోని
తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల మహేంద్రాహిల్స్
విద్యార్థులు ఓయూలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సెల్ నిర్వహించిన
బాబుజగ్జీవన్‌రాం, పూలే, అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి
ప్రభాకర్‌తో టీచర్లు, విద్యార్థులు

## జైభీమ్ మహార్యాలీని జయప్రదం చేయండి



ఘట్‌కేసర్‌లో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మల్లేశ్ తదితరులు

**ఘట్‌కేసర్,ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** సోమవారం జరిగే జైభీమ్ మహార్యాలీని జయప్రదం చేయాలని అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్-ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మీసాల మల్లేశ్ పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఆదివారం జైభీమ్ మహార్యాలీకి సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మల్లేశ్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో సోమవారం సాయంత్రం 4 గంటలకు బాబాజగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి 125 అడుగుల డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు జైభీమ్ మహార్యాలీ నిర్వహిస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ సంఘాల నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఘట్‌కేసర్ అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీ బయలు దేరుతుందని అందరూ తప్పకుండా సకాలంలో రావాలని మల్లేశ్ సూచించారు. ఈకార్యక్రమం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, డాక్టర్ పినపాటి ప్రసాద్, సుబ్బారావు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి
### జిల్లా అధ్యక్షులు రాజశేఖం రెడ్డి



అంబేద్కర్ విగ్రహ పరిసరాలను శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు

**ధారూరు, ఏప్రిల్13,ప్రభాతవార్త:** బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రాజు నాయక్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ పరిసర ప్రాంగణం శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ ను నిర్లక్ష్యం చేసిందన్నారు. గాంధీ పేరు ను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఓట్ల కోసం వాడుకొని, ఇప్పుడు ఓట్లు రాకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని భుజాన ఎత్తుకుందనీ చెప్పారు. ఎన్నోసార్లు అంబేద్కర్ భారతరత్నని ఇవ్వకుండా అడ్డుపడ్డారు.

భారతరత్న అవార్డు నెహ్రూ కుటుంబ సభ్యులైన రాజీవ్ గాంధీ ఇంద్ర గాంధీ లకు ఇవ్వడం జరిగింది కానీ అంబేద్కర్ ఇవ్వలేదనే విషయాన్ని అందరూ గమనించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికారి ప్రతినిధి రాజేందర్ గౌడ్, జిల్లా నాయకులు కృష్ణ, మండల పార్టీ మాజీ అధ్యక్షులు రమేష్, రవీందర్ గౌడ్, కృష్ణ, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, మండల జనరల్ సెక్రెటరీ రాఘవేందర్, బీజేవైఎం నాయకులు సాయి గౌడ్, మాజీ సర్పంచ్ పరమేష్, వెంకటయ్య, జానీ వెంకటయ్య, జగదీష్ ,బిజెపి సీనియర్ నాయకులుపాల్గొన్నారు.

# వివాదస్పదమవుతున్న విగ్రహాల ఏర్పాటు



మండల కేంద్రలో ఏర్పాటు చేసిన విగ్రహాలు

**నవాబుపేట ఎప్రిల్ 13,ప్రభాతవార్త :** నేడు భారత రాజాంగ నిర్మాత దళితుల ఆశాజ్యోతి భీంరావ్ రాంజీ అంబేద్కర్ 134 జయంతి. ప్రపంచానికి పరిచయం అక్కరలేని పేరు ఆయన స్వంతం. 14 ఏప్రిల్ 1891లో మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాఅణువాడగ్రామంలో రాంజీసక్పాల్, భీమాబాయి దంపతులకు 14 సంతానంగా 14 ఏప్రిల్‌న జన్మించాడు. ఆయన దళిత ఉద్ధరణకోసం అవతరించిన అవతార పురుషునిగా నేడు దళిత బడుగు బలహీన వర్గాలచేత కీర్తింపబడుతున్న అతికొద్ది మహానుభావుల్లో ఆయన అగ్రామిగా నిలిచారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న అతికోద్ది మేధావుల్లో ఆయనకు సముచిత స్థానం ఉంది.

ప్రపంచ మేధావిగా ఆనయ కీర్తి ఎల్లలు దటింది. అంబేద్కర్ అసమానతలపై సమర శంఖం పూరించి అంచలంచలుగా ఎదిగిన ఆయన అదర్శప్రాయుడై నేటికి చెక్కుచదరని ఆధరణతో చరిత్రపుటల్లో నిలిచి మహానుభావుడు.డిసెంబర్ 6న 1956లో 65 వయసులో మరణించారు. ఇదిలా ఉండగా నిత్యనూతనమైన ఆయన ఆశయాలను గౌరవించానలని ఆయన ప్రజల మదిలో మెదలాలని ఆయన ఘనత భావితరాలు గుర్తించాలని భావించి అంబేద్కర్ విగ్రహాలను నగరాల్లో, గ్రామాల్లో స్థాపించేందుకు చేస్తున్న కృషి నేటికి స్ఫూర్తిదాయకంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో విగ్రహాల ఏర్పాటు ఆవిష్కరణ విషయం వివాదాలకు తావిస్తోంది. ఈ నేపథ్యంలో అంబేద్కర్ ఆశయాలకు భంగం కలుగుతోందనే విషయం చర్చనీయాంశంగా మారుతోంది. ప్రతిఏటాఏప్రిల్14 వస్తుందంటే చాలు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించేందుకు అభిమానులు చర్యలు ప్రారంభిస్తారు. దీంతో విగ్రహ ఏర్పాటులో నేను అంటే నేను గొప్పని శిలా ఫలకాలపై నాపేరు ఉండాలని లేదు నా పేరు ముందుడాలని, ఫలాన పేరు అసలే ఉండకూడదని వివాదాలకు తెరలేపి విగ్రహాలను గాలికి వదిలేసిన ఘటనలు కోకొళ్ళలుగా ఉన్నాయి. సంవత్సరాల తరబడి ఈవిష్కరణకు నోచుకోక ప్రతిష్టించిన చోటే పాడవుతున్న విగ్రహాల సంఖ్య అధికంగానే ఉన్నాయి. చివర చాటుమాటున విగ్రహాలపై ఉన్న ముసుగును తీసివేసిన ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో అభిమానులు రెండు గ్రుపులుగావిడిపోయి విగ్రహాలను గాలికి వదిలేస్తూ చోధ్యం చూస్తున్నారు. ఇటీవల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జోతిరావుపూలే, అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల విషయంలో కూడా వివాదానికి తెలేపారు. 1985లో ఏర్పాటైనా అంబేద్కర్ యువజన సంఘంలో ప్రధాన పాత్ర పోషించిన వారు కొందరు ఈ విగ్రహాల ఏర్పాటులో కూడా నిస్వార్థంతో పనిచేస్తున్న తరుణంలో వారిని ప్రక్కన పెట్టాలనే కుతంత్రం చేయడంతో ఇన్నాళ్ళు ఐక్యంగా ఉన్న సంఘాన్ని కొందరు విచ్చినం చేసే కుట్రకు తెరలేపడంతో ఇన్నాళ్ళు సంతోషంగా సేవలందించిన వారిని దూరం చేయడంపై వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ రాజకీయం చోటు చేసుకోవడంతో దళితుల ఐక్యతకు భంగం వాటిల్లే ప్రమాదం ఏర్పడింది. విగ్రహాలను స్థాపించాలని భావించినప్పుడు అందరి ఆమోదంతో సమీష్టిగా కార్యక్రమం పూర్తి అయ్యేవరకు ఉండి విజయ వంతంగా సఫలికృతం కావాలని లేని పక్షంలో విగ్రహాల ఏర్పాటు విషయం జోలికి వెళ్ళ కుండా ఉండటం సముచితమని దళిత మేధావులు భావిస్తున్నారు. ఈ వివాదాలు మహానుభావుడు అంబేద్కర్ ఆశయానికి విరుద్ధమని సమీకరించు భోదించు పోరాడు అన్న అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలని సూచిస్తున్నారు. విగ్రహాలు ఏర్పాటు అనివార్యమని భావించినప్పుడు సామరస్యపూర్వకంగా విలువలతో కూడిన కార్యక్రమానికి కృషి చేయాలని వారు పిలుపు నిస్తున్నారు. ఈ వివాదాలు అయా విగ్రహాల ఏర్పాటు విషయంలో కూడా ఇదే తంతు కొనసాగుతున్నదని ఇది మంచి పరిణామం కాదని వారు హెచ్చరిస్తున్నారు.

## ఎల్లమ్మ గుడికి గేటు ఏర్పాటు



నందిగామలో ఎల్లమ్మ గుడికి గేటు ఏర్పాటు చేసిన దృశ్యం

**నందిగామ ఏప్రిల్13ప్రభాతవార్త:** ఆపదలో నిరుపేదల పాలిట ఆపద్బాంధవునిగా పేరుందిన సదర్ శీను ఆధ్యాత్మిక చింతనతో సేవా మార్గాన్నిఎంచుకొనిజనంచేతప్రశంసలుఅందుకుంటున్నారు. నందిగామమండలకేంద్రంలోని ఎల్లమ్మ రాళ్ల కాలనీలో ఉన్న మహిమాన్వితమైన ఎల్లమ్మ తల్లి దేవాలయ గుడిని నందిగామ సదర్ ఉత్సవ కమిటీఅధ్యక్షుడు సదర్ శ్రీను సొంత ఖర్చులతో పునరుద్ధరించి దేవాలయానికి ఇనుప ఊచలతో గ్రిల్స్ ఏర్పాటుచేసి రంగులు వేశారు. అమ్మోరు తల్లిఆశీస్సులతోనే ఈ మహాకార్యానికి శ్రీకారం చుట్టినట్లు సదర్ శ్రీను వెల్లడించారు. ఈసందర్భంగా సదర్ శ్రీనును కాలనీవాసులు అభినందించారు.గత వారం రోజులక్రితంమృతి చెందిన నిరుపేద తప్పుడు నర్సింలు దశదినకర్మ కార్యక్రమం ఖర్చులకోసం రూ.10 వేలు అతని కుటుంబ సభ్యులకు అందజేసిన మానవతా మూర్తి సేవలను పలువురు ప్రశంసించారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి కుమారుడు మృతి

**నందిగామ ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** నందిగామ మండలం చేగూరులో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటాచారి ఇంట్లో శనివారం సాయంత్రం ఘోర విషాదం చోటుచేసుకుంది. మచ్చలేని చంద్రుడిలా వెలిగిపోతున్న ఆ ఇంట్లో ఏ గ్రహణం కన్ను కుట్టిందో కానీ.. అభం శుభం తెలియని మాస్టర్ అచ్యుత్ అనే ఏడాదిన్నర పసిబాలుడు ఇంట్లో ఆడుకుంటూ వెళ్లి నీటి బకెట్లో మునిగి విగత జీవిగా అగుపించడంతో ఆ ఇంటిల్లిపాది ఒకింతగా శాక్ కు గురై కాలరాత్రిని తలపించింది. హృదయాలను కలిసి వేసే ఈ చేదు వార్తను ఈ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ముసి ముసి నవ్వులతో.. బుడిబుడి నడకలతో.. అమ్మను ఆట పట్టిస్తూ..ఇంటిల్లిపాది హృదయాలను దోచుకొని.. ఏడాది క్రితం పుట్టినరోజును జరుపుకున్న ఆ గారాల పట్టి ఇక లేడనే చేదు వార్తను విన్న ఆ బుడతడి తల్లికి పుట్టెడు పుత్ర శోకాన్ని మిగిల్చింది. నందిగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి కుమారుడు అకాల మృతి పట్ల పలువురు కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ శ్రేణులు, బంధుమిత్రులు, తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ఘోరసంఘటన తెలిసిన కాంగ్రెస్ శ్రేణులు హనుమాన్ జయంతి శోభయాత్రకు దూరంగా ఉన్నారు.

## రజతోత్సవ సభని విజయవంతం చేద్దాం
### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



**ధారూరు,ఏప్రిల్13,ప్రభాతవార్త:** ఈనెల 27నవరంగల్‌లో నిర్వహించ ున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో కలిసి చలో వరంగల్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 27న వరంగల్‌లో జరిగే రజతోత్సవ బహిరంగ సభ ను విజయవంతం చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 27 ఏప్రిల్ తేదీతో 25 ఏండ్లు కావొస్తున్న శుభ తరుణంలో వరంగల్‌లో నిర్వహించబోయే రజతోత్సవ సభకు తెరాస పార్టీనాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి సభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మండల సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,దేవేందర్,చిన్నయగౌడ్, రహమతుల్లాఖాన్ ,జైపాల్‌రెడ్డి, యాత్ర గౌడ్,హఫీజ్,వెంకటయ్య,శశాంక్,మహేష్, గట్టేపల్లి వెంకట్, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలి



**నవాబుపేట ఎప్రిల్ 13,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు విధిగా భక్తిభావాన్ని కలిగి ఉండాలని కాంగ్రెస్ పార్టీ చెవెళ్ళ నియోజక వర్గం ఇంచార్జ్ పమెన భీమ్‌భరత్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మీనపల్లికలాన్‌లో బోడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఊరడమ్మ గ్రామదేవత ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశ్శీస్సులు గ్రామంపై మెండుగా ఉండాలని అన్నారు. ఉత్సవాలు ఐక్యతను ప్రేరేపిస్తాయని అదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. గ్రామాలు అభివృద్ధి సాధించాలంటే సమీష్టిగా ఉండాలని అందుకు ఈలాంటి ఉత్సవాలు దోహదం చేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చేడిపల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు సామ వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సంగమేష్ కరణం రఘు, ఘనపురం ప్రసాద్, నర్సింహరెడ్డి, దయాకర్‌రెడ్డి, సురేష్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి, బుచ్చయ్య, పెంటయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధిచేసిన బిజెపి నాయకులు

**పూడూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నీళ్లతో శుద్ధిచేయడంతో మనస్సుకు ప్రశాంతత లభించిందని బిజెపి వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ పేర్కొన్నారు.ఈ నెల 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర భారతీయ జనతాపార్టీ పిలుపు మేరకు ఆదివారం పూడూరు మండలం పరిధిలోని కంకల్ గ్రామంలోఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నీళ్లతో శుద్ధిచేసి పరిసరాలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగే అంబేద్కర్ జయంతీ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా అందరు పాల్గొనాలని కోరారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాంచెంద్రయ్య, పల్లెకుర్వ శంకర్,విఠల్,చంద్రశేఖర్,చాకలి శ్రీశైలం పాల్గొన్నారు.

## ప్రారంభమైన అమ్మ ఫార్మసీ

**కొత్తూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతానికి మెడికల్ షాప్ అద్భుత సేవ అని ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అన్నారు. కొత్తూర్ మండలం కోడిచెర్ల గ్రామంలో వైద్య సౌకర్యాల విస్తరణలో భాగంగా అమ్మఫార్మసీని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మె సత్యనారాయణతో కలిసి అమ్మ మెడికల్ షాప్‌ను ప్రారంభించారు. అత్యవసర సమయంలో ప్రజలకు మెడిసిన్లు అందుబాటులో ఉండడం ఎంతో అవసరమన్నారు. ఫార్మసీ యాజమాని శ్రీశైలంను అభినందించి, విజయవంతమైన వ్యాపార భవిష్యత్తు కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మెండెకృష్ణ, మాజీ సర్పంచులు జంగయ్యయాదవ్, మోహన్‌రెడ్డి, సంతోష్‌నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షులు జంగయ్య, నాయకులు మాణిక్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, చెన్నయ్య, రాములు, మల్లేష్,కడాల శ్రీశైలం, శ్రీనివాస్‌యాదవ్, శివచారి, సాగర్‌దినేష్, సుధీర్, గుట్ట రాజు, కిరణ్‌మహేష్ తదితరులు ఉన్నారు.